## దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ కీలకం



కాంగ్రెస్ పనితీరుపై విస్తృత ప్రచారం చేయండి
పిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్,
-మంత్రులు భట్టి, పొంగులేటి

2లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 15 | ఏప్రిల్ | 2026 పేజీలు : 8

# ఎన్నికలతోనే సరిపెడతారా..
# యాది మరిచారా..!



## రైతు భరోసాపై రైతుల్లో గుబులు



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్థిక సంక్షోభంలో ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వం పెద్దలు చెప్తున్న మాటలను నమ్మాల్సిందే. కానీ ఇచ్చిన హామీలను ఒక్కోటి వదిలేసుకుంటూ పోతే ప్రశ్నించక తప్పకపోవచ్చు. యాది మరిచారా.. లేక ఖజానాలో డబ్బులు లేకపోవడంతో వదిలేశారో కానీ రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో జమకా లేదు. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబంధించి వేసంగి పంటకు ప్రభుత్వం ఎకరానికి మాత్రమే రైతు ఖాతాల్లో జమ చేసింది. ఎంత భూమి ఉన్నా ఎకరానికి (ఆరువేలు) జమ చేశారు. ఎకరం పైన ఎంత భూమి ఉన్నా రైతు భరోసా జమ చేయక పోగా, జమ చేస్తారో లేదో తెలియని స్థితి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రైతుబంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా పేరు మార్చి ఎకరానికి 15వేలు ఇస్తామని ప్రకటించారు. రైతు బంధు ఎవరికి ఇవ్వాలి ఎలా ఇవ్వాలి కౌలురైతుల సంగతేంటి. భూ పరిమితి విధించాలా ఇలా అనేక అంశాలపై సమాలోచనలు జరపటంతో పాటు జిల్లా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ ప్రక్రియల నడుమ ఒక సీజన్ రైతు బరోసా అటకెక్కింది. చివరకు ఎంత భూమి ఉన్నా సాగులో ఉన్న ప్రతి ఎకరానికి మిగతా 2లో..

# మండే సూరీడు..!



- భద్రాద్రి 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత
- జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- సింగరేణి ఏరియాలో మరీ అధికం
- ఎండతీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు, దినసరి కూలీలు
- ప్రత్యామ్నాయాల వైపు చూపు



సూరీడు మరీ మండిపోతున్నాడు. ఎండ నిప్పులు చెరుగుతుండటంతో ప్రజల అల్లాడిపోతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే ఎండల ప్రతాపం అమాంతం పెరిగిపోయింది. పగటి ఉష్ణోగ్రతలతో పాటు వేడి గాలులు వీస్తుండటంతో మధ్యాహ్నం వేళల్లో ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు.

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. భానుడు మండే అగ్నిగోళంగా తన ప్రతాపాన్ని తెల్లారుతుండగానే చూపిస్తున్నాడు. జిల్లాలోని అశ్వాపురం మండలంలో మంగళవారం అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, అత్యల్పంగా దమ్మపేట మండలంలో 38.4 డిగ్రీలు నమోదైంది. సింగరేణి ఏరియాలో ఉష్ణోగ్రత 41.6 డిగ్రీలే ఉన్నప్పటికీ ఎండ తీవ్రత మరింత అధికంగా ఉంది.జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గం. దాటితేనే గానీ ఎడ తీవ్రత తగ్గడం లేదు. ఇప్పుడు ఎండల తీవ్రత అంత ఘోరంగా ఉంటే రానున్న మే మాసాన్ని తలుచుకుని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కాగా ప్రజలు ఎండ వేడిమి నుండి తప్పించుకునేందుకు రకారకాల ప్రత్యామ్నాయం వైపు మిగతా 2లో..

## రాజ్యాంగ పరిరక్షణే సరైన నివాళి : బాగం

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న ఎన్‌డిఎ సర్కార్
-అంబేడ్కర్‌కు ఘన నివాళి

2లో..



## బాబా సాహెబ్ ఆశయాలు సమాజానికి దిక్సూచి



2లో..

-సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి
-దేశ పురోభివృద్ధికి ప్రజా స్వామ్యం పరిరక్షించబడాలి
-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

# దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ కీలకం



**ప్రజాపక్షం/ ఖమ్మం:** దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ కీలకమని. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ అనంతరం సుదీర్ఘ పాలనలో దేశాని అన్ని విధాల అభివృద్ధి చేసిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారానికి ముందు కాంగ్రెస్ జెండాను మహేష్‌కుమార్ గౌడ్ ఆవిష్కరించగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లోతీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. సామాన్యులను సైతం దేశ ప్రధానులుగా మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్మాణపరంగా మరింత పటిష్ట పరిచేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. కుల సర్వేచేసి సామాన్య ప్రజల స్థితి గతులను తెలుసుకుని సంక్షేమ కార్యక్రమాలని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాని అప్పుల్లో ముంచిందని ఆయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రాని పురోగమణం వైపు నడిపిస్తున్నామని అన్నారు. విపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటాలడుతే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. బీఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరు అడ్డుకోలేరని ఆయన తెలిపారు. వేదుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాంరెడ్డి, శాసన సభ్యులు రాందాస్ నాయక్ , రాఘమయి, కార్పొరేషన్ చైర్మెన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, నాయకులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,దీపక్ చౌదరి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# మండే సూరీడు..!

**(మొదటిపేజీ తరువాయి)** చూపు మరల్చారు.

**అల్లాడుతూ...**

అత్యవసర సమయాల్లో తప్ప మధ్యాహ్నం 12 తర్వాత బయటకు వచ్చే పరిస్థితి లేదు. తప్పని సరి పరిస్థితుల్లో వస్తే ముఖాలకు మాస్కులు ధరించి రావాల్సి వస్తోంది. పాద చారులు, వాహన దారులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వేడిని తట్టుకోలేక ప్రజలు చల్లని పానియాలపై దృష్టి సారించారు. వేసవిలో జ్యూస్ పాయింట్లకు తెగ గిరాకీ పెరిగిపోయింది. ఇదిలా ఉండగా విద్యుత్ మీటర్లు గిర్రుమని తిరుగుతున్నాయి. ప్రజలు కూలర్లు, ఏసీల నమ్ముకుని సేదతీరుతున్నారు. ఈ క్రమంలో ఒక్క నిమిషం విద్యుత్ కోత ఏర్పడినా తట్టుకోలేక పోతున్నారు.

**ఎండ – ఉక్కపోత...**

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజలు ఉక్కపోతలకు గురవుతున్నారు. గడిచిన పదిరోజుల క్రితం పగటి పూట ఎండ ఇరగదీసినా రాత్రి పూట ప్రజలు కొంత ఉపశమనం పొందారు. కానీ ఇప్పుడు పరిస్థితి అందుకు భిన్నంగా మారిింది. పగటిపూట ఎండ దంచి కొడుతుండగా రాత్రిళ్లు ఉక్క పోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రతకు దినసరి కూలీలు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ పోలీసులు కార్మికులు నిరకయాతన పడుతున్నారు. రాబోయే మాసపు రోజుల్లో రాత్రిపూట కూడా వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆరెంజ్ జోన్‌లో ...**

ఉష్ణోగ్రతల రీత్యా జిల్లాలోని 16 మండలాలు ఆరెంజ్ జోన్‌లో ఉన్నాయి. ఈ మండలాల్లో 40 డిగ్రీలకు పై బడిన ఎండ తీవ్రత ఉంది. ఆరెంజ్ జోన్‌లో ఉన్న మండలాల్లో అశ్వాపురం 42.4 డిగ్రీలు, దుమ్ముగూడెం 42.2, కరకగూడెం 42.1, మణుగూరు 42.1, భద్రాచలం 42, పినపాక 42,చుంచుపల్లి 41.6,లక్ష్మీ దేవిపల్లి 41.6, (కోయగూడెం) 41.6, సుజాతనగర్ 41.5,చర్ల 40.5, 40.5, ఆళ్లపల్లి 40.4, చంద్రుగొండ 40.3, బూర్గంపాడు 40.1 ఉన్నాయి.

**ముందుజాగ్రత్త ఎంతో ముఖ్యం...**

వేసవికాలంలో ఎక్కువ మంది సర్వసాధారణంగా వడదెబ్బకు గురవుతుంటారు. ఈ విషయంలో పిల్లలు ఎక్కువ ప్రమాదానికి గురవుతున్నారు. తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, చర్మం పొడిబారడం, శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం, నీరసంగా ఉండటం, మూత్రం పసుపురంగులోనికి మారడం వంటివి జరుగుతుంటాయి. వడ దెబ్బ తగిలిన వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, తడి గొడ్డతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వడ దెబ్బతిగిన వారి కొన్ని సందర్భాల్లో అపస్మారక స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అలాంటి వారు, చల్లని ద్రవ పదార్థాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. లేతరంగులో ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. కనీసం 4 లీటర్ల నీరు ప్రతీనిత్యం తాగాలి. ఆహారాన్ని తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు తీసుకోవాలి, ఇంటిలోపలకి చల్లని గాలి ప్రవేశించే ఏర్పాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎన్నికలతోనే సరిపెడతారా.. యాది మరిచారా..!

**(మొదటిపేజీ తరువాయి)**

రైతు భరోసా వర్తింపచేస్తామన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది వేసంగి ( రెండవ పంట రభీ) కి సంబందించి నవంబర్, డిసెంబర్ మాసాల్లో రైతు భరోసా జమ చేయాల్సి ఉన్నా చేయలేదు. ఎన్నోసార్లు తేదీలు ప్రకటించినా, ఆచరణలో అమలు చేయలేదు. ఎట్టకేలకు మార్చిలో ఎరరాకు ఆరువేల రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి రైతు భరోసా ఇచ్చి ఆ తర్వాత ప్రభుత్వం చప్పుడు చేయడంలేదు. ఏప్రియల్ మాసం ముగిస్తే రభీ సీజన్ ముగిసినట్లే. సీజన్‌తో పాటు రైతు భరోసా కూడా ముగుస్తుందా, లేక జమ చేస్తారా అన్నది తేలాల్సి ఉంది. రైతు బందుకు సంబందించి ప్రభుత్వ పెద్దలు ఎటువంటి ప్రకటన చేయకపోవటంతో ఎకరంతో ఈ సారికి సర్దుకొమంటారే మోనన్న మీమాంశ రైతుల్లో కలుగుతుంది. మే, జూన్ మాసాలలో ఖరీఫ్ (వానాకాలం పంట) కు రైతు భరోసా జమ చేయాల్సి ఉన్నందున వేసంగి భరోసా పై రైతులకు అనుమానం కలుగుతుంది. కొన్నిచోట్ల సన్నరకానికి బోనస్ కూడా జమకాలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆశించిన స్థాయిలో ప్రారంభించక పోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2400, క్వింటా ఉండగా ప్రైవేటు వ్యాపారులు క్వింటా కేవలం 1600 నుంచి 1700 చొప్పున మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. రైతు భరోసాను పూర్తి స్థాయిలో జమ చేయటంతో పాటు రైతుల ఉత్పత్తికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ప్రాంభించాలని రైతుతు కోరుతున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే సరైన నివాళి : బాగం



**ప్రజాపక్షం / ఖమ్మం :** స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే అంబేద్కర్ కు మనమిచ్చే సరైన నివాళి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి కారణమై దేశ ప్రజలకు హక్కులు సమ కూర్చిన అంబేద్కర్ రాజ్యాంగానికి కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్ తూట్లు పొడుస్తుందని ఆయన ఆరోపించారు. భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ నాయకులు జెడ్పీసెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల హక్కులు కాపాడబడే విధంగా రాజ్యాంగం రచించబడిందన్నారు. రాజ్యాంగంలో లౌకిక, సామ్యవాద పదాలను చేర్చారని ఇప్పుడు లౌకికవాదం ప్రమాధంలో పడిందని హేమంతరావు తెలిపారు. ఎన్‌డిఎ ప్రమాదం నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. మతం పాలనలో బాగం కావడం ఈ దేశ ఐక్యతకు ప్రమాదమని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విదంగా వ్యవహరిస్తున్న పాలకులకు తగు రీతిలో సమాదానం చెప్పాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, రాష్ట్రసమితి సభ్యులు ఎండి. సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివ రెడ్డి, నాయకులు గాదె లక్ష్మీ నారాయణ, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, పోటు పూర్ణ చంద్రరావు, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ ఆశయాలు సమాజానికి దిక్సూచి



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి దిక్సూచి అని, సమసమాజ నిర్మాణానికి ప్రతొక్కరు నడుంబిగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాషాతో పాటు కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ముఖ్యాతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప మహనీయుడు భీమ్‌రావ్ అన్నారు. కుల వివక్షత లేని భారత దేశాన్ని నిర్మించాలన్నదే ఆయన ధ్యేయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాలతో నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ కల్పించిన ఫలాలను సమాజంలోని అట్టడుగు వర్గాల దరికి చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ పురోభివృద్ధికి ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయమని, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అంబేద్కర్ సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ నేటి యువత బాబాసాహేబ్ రాసిన రాజ్యాంగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆయన ఆశయాల సాధనకే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు.

**శేషగిరి భవన్‌లో :** సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం అన్నారు. బాబాసాహేబ్ అడుగు జాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, గనిగళ్ల వీరస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, కే రత్నకుమారి, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, గుమ్మడెల్లి దుర్గయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, కే ధర్మరాజు, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి





**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ విజ్ఞాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి రుంజ శ్రీను, చల్లా పుల్లయ్య, నీలం కాంతయ్య, సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, ఎస్ఐ విజయసింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ, గ్రామ పెద్దలు జంగాల శ్రీనివాసరావు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుస్మృతిని దహనం చేసిన చరిత్ర అంబేద్కర్‌ది



**ప్రజాపక్షం/బోనకల్:** హిందూ మతంలో వర్ణ వ్యవస్థను సృష్టించి కులాలతో విభజన చేసి దళితులను అంటరాని వాళ్లను చేసిన మనుస్మృతిని తొలిసారి దహన చేసిన చరిత్ర అంబేద్కర్‌దేనని డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మంగళవారం కలకోట, రాయన్నపేట గ్రామాల్లో సిపిఐ, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి పూర్ణచంద్రరావు, బొమ్మినేని కొండలరావు, నాగేశ్వరావు, మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఆనందరావు, యంగల యేసు, తోటపల్లి సునీత, యంగల కృష్ణవేణి, యంగల వెంకటమ్మ, యంగల పెద్దరమేష్, మరీదు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో దళితుల ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో స్థానిక ఎస్ఐ సోమేశ్వర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో, ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి మండల శాఖ ఆధ్వర్యంలో, మర్కోడు సర్పంచ్ సుతారి రమాదేవి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక మర్కోడ్ సర్పంచ్ రమాదేవి, ఉప సర్పంచ్ సతీష్, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, నాయకులు సుతారి కృష్ణ, సుధాకర్, బుర్ర వెంకన్న, ముత్తిలింగం పాయం నరసింహారావు, శ్రీనివాసాచారి, బూరుగడ్డ కృష్ణ, తెలగాని శ్రీనివాసరావు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీలోని వాడవాడలలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పలు వార్డులలో గల అంబేద్కర్ విగ్రహాలకు, ఏర్పాటు చేసిన చిత్రపటాలకు చైర్ పర్సన్ పోకబత్తిని అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా 2వ వార్డులో బెస్ట్ జవాన్‌గా మున్నాను ఆమె సన్మానించారు. అలాగే నాయుడేపేట చౌరస్తాలోని విగ్రహానికి ఏసీపీ తిరుపతి రెడ్డి, పూలమాలలు వేశారు. 31వ వార్డులోని అంబేద్కర్ గ్రంథాలయం దగ్గర ఏర్పాటు చేసిన చిత్రపటానికి 30వ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అక్కడి అంబేద్కర్ ర్విగహానికి సిపిఎం మున్సిపాలిటీ కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి పూలమాలలు వేశారు. ఖమ్మంరూరల్ మండలంలోని కొండాపురంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు విగ్రహానికి పూలమాలలు వేశారు. గోళ్లపాడులో సర్పంచ్ గుండు శ్రావణిశ్రీను, పోలిశెట్టిగూడెంలో సర్పంచ్ కళ్లెం జాన్‌రెడ్డి, గూడూరుపాడులో సిపిఐ సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి కమలాకర్, పల్లెగూడెంలో సిపిఐ సర్పంచ్ శృజన, దారేడులో సర్పంచ్ వెంకటేశ్వర్లు, మంగళగూడెంలో సత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అలాగే పలువురు సర్పంచ్‌లు పంచాయతీ కార్యాలయాలలో చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాలలో ఎస్ఐ హరికృష్ణ, సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు, బిఆర్‌ఎస్ నాయకుడు ముత్యం పెద్ద కృష్ణారావు, సిపిఎం నాయకుడు మోహన్‌రావు, సిపిఎం నాయకుడు ఉప్పలయ్య, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**మధిరలో ఘనంగా అంబేడ్కర్ జయంతి**




**ప్రజాపక్షం/ మధిర :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న స్వర్గీయ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మధిరలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ ఎ.వినోద్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఇ.వీరయ్యలు మాట్లాడుతూ సమాజంలో ఉన్న బడుగు, బలహీన నిమ్న వర్గాల వారికి సమన్యాయం జరగాలని చివరి వరకు పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అవసరమైన అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రంచిపచేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. నేడు సమాజంలో ఉన్న బడుగు, బలహీన, నిమ్న వర్గాల వారు అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు, విద్యా ఉద్యోగాలు, రాజకీయ రంగం అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు అంబేద్కర్ ముందు చూపుకు నిదర్శనమని అన్నారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు ముందు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు, సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి





**ప్రజాపక్షం/వైరా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమే ఈ రోజు సంక్షేమ పథకాలను మనం అందుకుంటున్నామని, అలాంటి మహానుభావుడు ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు కొనసాగాలని, దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా కొప్పుల




**ప్రజాపక్షం/చింతకాని :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, షేక్ అబ్దుల్ నబీలు మంగళవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి , ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల గోవిందరావు, అబ్దుల్ నబీలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ నియామకానికి కృషి చేసిన భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురికి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, గొడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహోన్నోత నేత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఆయన సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను ఈ రోజుకి స్మరించుకుంటూ జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కొనియాడారు.

## మహోన్నతుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**ప్రజాపక్షం/చింతకాని :** సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం చింతకాని మండల వ్యాప్తంగా పలు గ్రామల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయసాధనకు పునరంకితం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చింతకాని :** చిన్నమండవ గ్రామంలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో నాగులవంచ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చిన్నమండవ సర్పంచ్ పర్చా రామచంద్రరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రైతులు దళారులని నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కౌలు రైతులు తమ వివరాలను మండల వ్యవసాయాధికారి వద్ద నమోదు చేసుకొని పంట కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ సహకార సంఘ సిఈవో యాలముడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, ఏఈవో, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**ప్రజాపక్షం/ బోనకల్ :** భారతదేశంలోని అణగారిన, సబండ వర్గాల ప్రజలకు సమాన హక్కులు, న్యాయం కల్పించేందుకు అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడని సిఐటియు మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కిలారి సురేష్, బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల స్ఫూర్తితో సమసమాజన స్థాపన కోసం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్య.కా.సం మండల అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు, కెపిఎస్ నాయకులు ఉప్పర్ల శ్రీను, ఎస్కే మీరా, కోసరి గోపి, సైదా, మల్లెల కృష్ణ, జక్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కడు పేదరికంలోనూ వికసించిన విద్యా కుసుమం కీర్తన



**ప్రజాపక్షం/ బోనకల్ :** కడు పేదరికాన్ని సైతం లెక్క చేయకుండా చదువు మీద ఉన్న మక్కువతో పట్టుదలతో చదివి బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాలి కీర్తన ఇంటర్ బైపిసి విభాగంలో 971 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. కీర్తన తండ్రి గాలి గోపి పదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి కుటుంబాన్ని పోషించడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ తన కూతురి చదువుపై ఎలాంటి రాజీ పడకుండా ఉన్న పరిస్థితుల్లోనే ప్రభుత్వ కళాశాలలో చదివించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్నా కీర్తన తన లక్ష్యాన్ని విడిచి పెట్టకుండా కష్టపడి చదివి బైపిసి విభాగంలో 971/1000 మార్కులు సాధించడం పట్ల గ్రామస్థులు, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ చదువును నిర్లక్ష్యంగా చేసే కొందరు విద్యార్థులకు కీర్తన విజయం ఒక గట్టి గుణపాఠం నేర్పిస్తుంది. కష్టసాధ్యమైన పరిస్థితుల్లోనూ విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని ఈ విద్యార్థి నిరూపించింది. గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు కీర్తనను అభినందిస్తూ భవిష్యత్‌లో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/వైరా:** రహదారుల భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని వైరా ఎస్సై రామారావు అన్నారు. అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైరా మండలం బ్రాహ్మణపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేశారు. అలాగే సిరిపురం, గన్నవరం గ్రామాల్లో రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ చిలకా కోటయ్య, పాలూరు ప్రజలు పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్ వద్దు .. చిరు ధాన్యాలు ముద్దు

**ప్రజాపక్షం/చింతకాని :** చిన్నారులు జంక్ ఫుడ్ మాని పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు పేర్కొన్నారు. నాగులవంచ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, ఆయాలు నాగమణి, చిన్నారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

### తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి



**ప్రజాపక్షం/ కొణిజర్ల :** రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తనికెళ్ల గ్రామ సర్పంచ్ గడల కళావతి, కొణిజర్ల పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలపరిదిలోని తనికెళ్ల రైతువేదికనందు మంగళవారం వాహనదారులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ద్విచక్రవాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటుబెల్టు ధరించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని మద్యం సేవించి నడిపితే ప్రమాదాలబారినపడి కుటుంబాలు వీధినపడతాయని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు నిద్ర వస్తే మంచినీరుతో ముఖం కుడుక్కోవాలని అలాగే కొద్దిగా మంచినీరు తాగి బండి పక్కకు ఆపి విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. సెల్లఫోన్ మాట్లాడుతు వాహనం నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని సెల్‌ఫోన్ మాట్లాడుతు వాహనం నడపొద్దని పేర్కొన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తు వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ చల్లా మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, గడల భాస్కర్‌రావు, గడల నరేంద్రనాయుడు, శివాలయం చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు, కవిడ మురళీకృష్ణ, బండి లక్ష్మీనారాయణ, గుమ్మిడెల్లి వెంకటేశ్వర్లు, యాసా వెంకటేశ్వరరావు, బాసా వెంకటేశ్వర్లు, బాణోత్ రామయ్య, చల్లా నారాయణ, ముప్పిడి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పరిధిలోని పలు గ్రామాలలో వీధులలో అంబేద్కర్ 135వ జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరులో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అదేవిధంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రశ్నించే స్వేచ్ఛ, ఆర్థిక, సామాజిక, సాంఘిక, రాజకీయ సమానత్వం ఏర్పడితే అంబేద్కర్ ఆశయాలు ఆశలు నెరవేరుతాయి అని, ఇదే మన పాలకుల మహానయుడికి ఇచ్చే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటాలకు నివాళులర్పించి ఆయన లక్ష్యాలను, ఆశయాలను ముందుకు తీసుకు పోదామని ప్రయత్నాలు చేశారు. కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో చిత్రపటాలకు కార్యదర్శులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ తో పాటు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి శీలం కవిత, గద్దల శ్రీనివాస్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్విట్లు పంపిణీ చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు సంక్రాంతి కృష్ణారావు, మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు తిరుపతిరావు, బొర్రా నర్సింహారావు, కోట లోకేష్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో మండల నాయకులకు స్థానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన జిల్లా కమిటీలో మండలానికి స్థానం లభించింది. ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గత 13 సంవత్సరాలుగా పని చేస్తున్న వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డికి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఎర్రుపాలెం క్లస్టర్ ఇంచార్జి కంచర్ల వెంకటనర్సయ్యకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెగళ్లపాడు మాజీ సర్పంచ్ భర్త సగ్గుర్తి వెంకటనారాయణకు కార్యదర్శిగా అవకాశం కల్పించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, అనుమోలు కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, షేక్. ఇస్మాయిల్, పసుపులేటి వెంకటనారాయణ దేవరకొండ శ్రీనివాసరావు, జాని భాషా, దేవరకొండ అనిల్, వెంకటరత్నం, రాజేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంఎల్ఏ కూనంనేని కృషి

- మంజూరైన రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు
- మంత్రి తుమ్మలకు అభినందనలు తెలిపిన కూనంనేని
- ప్రతీ గింజకు మద్దతు ధర : - ఎంఎల్ఏ కూనంనేని



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** నియోజకవర్గ పరిధిలోని మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి పరిసర ప్రాంతాలతో పాటు పాల్వంచ పరిసర గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా నియోజగవర్గంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి కేంద్రాలను కేటాయించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట కోత దశకు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రతీ గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మంజూరైన కేంద్రాల పట్ల నియోజకవర్గ రైతాంగం, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కూనంనేని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## జూలూరుపాడులో నూతన బస్ షెల్టర్ కోసం భూమి పూజ





### ప్రజాపక్షం కథనానికి స్పందన..

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** బస్ షెల్టర్ లేక ప్రయాణికుల పాట్లు అనే శీర్షిక పేరిట 13న ప్రచురితమైన ప్రజాపక్షం కథనానికి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మండలం అధికారులు స్పందించారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని, చంద్రుగొండ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ మేధావి, బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వ్యాపార, పారిశ్రామిక ప్రాంతమైన జూలూరుపాడు మండల కేంద్రంలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నిలువ నీడ లేక పడరాని పాట్లు పడుతున్నారు. బస్సుల కోసం రోడ్డు సైనే పడిగాపులు కాస్తున్నారు. ఎండల తీవ్రత పెరుగుండటంతో ఎండ వేడిమికి ప్రజలు తట్టుకోలేక అల్లాడుతున్నారు. మరో వైపు చిన్న పిల్లలు, వృద్ధులు ప్రయాణికులు నిలువ నీడ కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండే ఎండలోనే నిలువ నీడ లేక బస్సుల కోసం గంటల తరబడి రోడ్లపై కిరాణ దుకాణాల ఎదుట, చెట్ల కింద వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది అంటూ ఇటీవల వెలువడిన ప్రజాపక్షం కథనంపై మండల అభివృద్ధి అధికారి, తహాశీల్దార్ లతో చర్చించి నూతన బస్ షెల్టర్ కోసం ప్రధాన సెంటర్ నందు పలుగు పట్టి తవ్వి, కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసారు.

### కాంట్రాక్టర్‌పై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే...

గత 25 సంవత్సరాలుగా మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రత్యేక చొరవతో సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి బస్సు షెల్టర్ ఏర్పాటు చేపిస్తుంటే, ఇంత మంచి




భూమి పూజ కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం కరెక్ట్ కాదని ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసే కార్యక్రమాలకు, కనీసం టెంట్ లేదు, ఫ్లెక్సీ లేదు, ఇక్కడ ఏం జరుగుతుంది అని ప్రజలకు తెలియక అయోమయంలో వున్నారని. ముందస్తు చర్యలు చేపట్టాలని మరోసారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి , మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంఆర్పీఎస్, ఎంజెఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు దళిత ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని భక్తి, గౌరవాలతో ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ ఇసంపల్లి నరసింహారావు రిబ్బన్ కటింగ్ చేయగా, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కందుల కృష్ణార్జునరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆ కూడలికి అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేశారు. ప్రధాన కూడలి నుండి గౌతమినగరం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు, మహిళలు, యువత భారీగా పాల్గొని జైభీమ్ నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. డప్పుల మోగింపు, జెండాలతో సాగిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు మన బలమని, వాటిని కాపాడుకోవాలంటే ఐక్యత అవసరమని అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కులాలు, వర్గాలు అనే తేడాలు లేకుండా అందరూ ఐక్యంగా నిలిచి అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీఎంజేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్, సిపిఐ, సీఐటీయూ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఆదివాసి సంఘాలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి





- మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళదాం
- దళిత సంఘాల ఆధ్వర్యంలో వేడుక
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన డా.తెల్లం,పొదెం

**ప్రజాపక్షం/భద్రాచలం :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం అంబేద్కర్ పరితపించిన తీరును అభివర్ణించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యలతో పాటు పలువురు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ పరితపించారని, సమసమాజ స్థాపన, అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అజరామరం అన్నారు. అంతా కలిసికట్టుగా సోదరభావంతో ముందుకు సాగిన నాడు అంబేద్కర్ కలలు గన్న సమాజం స్థాపితం అవుతుందని, ఆయన ఆశయాల సాధన కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, దళిత సంఘాల నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పాల్‌రాజ్, ముద్దా పిచ్చయ్య, చాట్ల రవికుమార్, రాజేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో :** భద్రాచలం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఎల్ఏ వెంకట్రావు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. రాజ్యాంగ ఫలాలు క్రింది స్థాయికి చేరేందుకు అంతా పాటుపడాలని, ఆయన చూపిన మార్గాని అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మెరిసిన గిరిజన విద్యా కుసుమాలు

- రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం
- అభినందించిన ఐటిడిఏ పిఓ



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటి ఇంటర్ ఫలితాల్లో విజయందుందుభి మోగించారు. ద్వితీయ సం. విద్యార్థినీలు మొత్తం 302 మంది పరీక్షలు రాయగా, 283 మంది ఉత్తీర్ణులై 93.71 శాతం, మొదటి సం. విద్యార్థులు మొత్తం 291 మంది పరీక్షలు రాయగా, 259 మంది పాసై 89 శాతం ఫలితాలు సాధించారు. ప్ర.సం.బైపిసిలో కే భావన 438/440, ఎంపిసిలో బి వైష్ణవి 467/470, ఒకేషనల్ ఐఎంలో భాను శ్రీ 484/500 రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. ప్ర.సం. పిఎస్‌టిటి గ్రూపులో ఇ.కీర్తన 479/500, సిఇసిలో పి సాయిలక్ష్మీ 477/500, సిఎస్ గ్రూపులో ఎం వరపూజశ్రీ 472/500, ఏటి గ్రూపులో కే పూజ 469/500, హెచ్ఇసి గ్రూపులో బి కీర్తన 461/500. యు ఆర్‌జేసి ఎంపిపి గ్రూపులో భానుప్రియ 455/470, బైపిసిలో ఎం పావని 423/400 మార్కులను సాధించారు. ద్వితీయ సం.బైపిసిలో ఎం దివ్య 979/1000, సిఎస్ గ్రూపులో కే హారిప్ప 974, ఎంపిసిలో అనిత 965, హెచ్ఇసిలో టి అర్చన1000, ఏటిలో పి అనూష1000, పిఎస్‌టిటిలో కే జ్ఞానేశ్వరి 955/, ఐయంలో కే శ్యామల 951, యుఆర్‌జేసి ఎంపిసిలో బపి సహస్ర 951, ఐఎంలో కే శ్యామల 940, సిఇసిలో బి నిహారిక 931, యుఆర్‌జేసి ఎంపిసిలో కే వనిత 931 మార్కులు కైవసం చేసుకుని భద్రాచలం గిరిజన గురుకులానికి వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ బి రాహుల్ విద్యార్థినీలను ప్రత్యేకంగా అభినందించారు. పిల్లల విజయంలోకీలక పాత్ర పోషించిన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందాన్ని ప్రశంసించారు.

## చిన్నారులను అభినందించిన ఎస్‌పి రోహిత్ రాజ్





**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటిన గిరిజన సోదరీ మణులను ఎస్‌పి రోహత్ రాజ్ అభినందించారు. వివరాల ప్రకారం సిపిఐ నాయకుడు భూక్య శ్రీనివాస్ పెద్ద కుమార్తె ప్రజ్ఞాభాయ్ ఇంటర్ మీడియట్ ఎంపిసి విభాగంలో 986/1000, చిన్నకుమార్తె 854/ 1000 మార్కులు సాధించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో ఆ చిన్నారుల తండ్రి పిల్లలను ఎస్‌పికి మర్యాద పూర్వకంగా కలిపించగా ఆయన ఆ చిన్నారుల ఇంటర్‌లో సాధించిన మార్కులను తెలుసుకుని అభినందించి మిఠాయిలు తినిపించారు. ఆడ పిల్లలకు చదువులు ఎంతో ముఖ్యమని, చదువు ఒక్కటే జీవితాన్ని మలుపుతిప్పుతుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువుల్లో ముందుకు సాగి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ ఆ ఇద్దరు చిన్నారులను దగ్గరుకు తీసుకుని ఆశీర్వదించారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ కార్యదీక్షతో, అనుకున్నది సాధించే వరకు విశ్రమించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నాయకులు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాన సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే నేడు మన దేశంలో పరిపాలన జరుగుతుందన్నారు. ఆయన చూసిన బాటలోనే మనమంతా పయనిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల బాధ్యులు, యువజన సంఘాల బాధ్యులు, అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాత పాల్వంచ 47వ, డివిజన్ సిపిఐ కార్పోరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జివిఆర్) యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జివిఆర్ యువసేన నేతృత్వంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, కార్పోరేటర్లు గుర్రం వెంటేశ్వర్లు, నామా కీర్తి, నాయకులు బర్ల వెంకటరత్నం తదితర నాయకులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ అంబేద్కర్‌ని స్మరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గురుబ్రహ్మ అవార్డ్ గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్ది మందిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒకరు అని విద్య, ఐక్యత, క్రమ శిక్షణతోనే భారతదేశ అభ్యున్నతి సాధ్యమని తెలియజేశారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో దేశాన్ని ఎకతాటిపై నడిచే విధానంగా భారతరాజ్యాంగ నిర్మాతగా మనకు ఆదర్శప్రాయులుగా నిలిచారు. మీరందరు కాబోయే భావి భారత పౌరులుగా అంబేద్కర్ ఆశయాలను అవలంభించాలని అత్యున్నత దేశంగా చరిత్రలో నిలపాలని బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అంబేద్కర్ చూసిన మార్గంలో నడుద్దామని సారపాక గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ సేవ సమితి సారపాక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని, ఆయన చూసిన మార్గంలో అందరం నడవాలని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత కాలంలో ఆయన పడ్డ కష్టాలు ఇంకెవ్వరు పడకూడదని బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసి, ఆయన రాజ్యాంగ రచనలతో అందరికి సమానత్వం ఉండాలని సూచించారని అన్నారు. సారపాక గ్రామం తన తండ్రి ధరావత్ రాజు చేతుల మీదుగా ఎటు చూసిన 4కిలోమీటర్లు విస్తరించ్చిందని, ఆయన చేతుల మీదుగా పెరిగిన గ్రామంగా అభివర్ణించారు. సారపాక ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సేవ సమితి అధ్యక్షురాలు దాసరి వెంకటరమణ, జానకమ్మ, రాణి, జెబి యూత్ అధ్యక్షులు మోహన్, రాంబాబు, తుమ్మల కిరణ్, చెలికాని జర్జ్, గణేష్, శ్రీను, రంగా, అంబేద్కర్ శ్రీకృష్ణ నగర్ కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## దళిత యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల కేంద్రంలోని, వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రోడ్డు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా ఆయన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించారు అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ఇప్పటికీ ప్రపంచంలోనే అతి ప్రగతిశీలమైనదిగా ప్రశంసలు అందుకుంటోంది అన్నారు. అస్పృశ్యత, కుల వ్యవస్థపై ఆయన తీవ్ర స్థాయిలో పోరాటాలు చేశారన్నారు. సమ సమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్, నాగరాజు, పవన్, నరేందర్, ఇ.నాగరాజు, ఎమ్మార్పీఎస్ సాయికుమార్, దళిత నాయకులు కిరణ్, బీసీ సంఘం నాయకులు బాపట్ల మురళి, వేపూరు నరసింహారావు, పుల్లారావు, బిఆర్ఎస్ రామ్మూర్తి, కాకటి కృష్ణ, గార్లపాటి వెంకటి, చంగల నరసింహారావు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపితో సురేష్‌కు సంబంధం లేదు

**ప్రజాపక్షం/కామేపల్లి :** అబ్బాస్‌పురం గ్రామానికి చెందిన ధరావత్ సురేష్‌కు బిజెపితో ఎటువంటి సంబంధం లేదని మండల అధ్యక్షులు జర్పుల రామారావు, రాష్ట్ర నాయకులు భూక్య శ్రీనివాస్ తెలిపారు. ఇల్లు ఇప్పిస్తానని చెప్పే అతని మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అతనికి పార్టీ సభ్యత్వం కూడా లేదని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలు రాష్ట్రం ద్వారా లబ్దిదారులకు చేరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బాగం రంగరావు, పోలూరి రామచంద్రయ్య, మండల నాయకులు జర్పుల కృష్ణ, ధరావత్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్



**- సిపిఐ జిల్లా కార్యదరి సాబీర్‌పాషా**

**ప్రజాపక్షం/పాల్వంచ :** అవమానాలు పొందిన చోటనే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తి ధాతగా, మహోన్నత నేతగా ఎదిగిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్. అంబేద్కర్ 135వ, జయంతి ఉత్సవాలను స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎస్‌సి, ఎస్‌టి హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎదురైన కష్టనష్టాలను ఎదుర్కోవటంతో పాటు అవమానాలను చిరునవ్వుతో దిగమింగిన ధీశాలి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిమ్నజాతులన్నింటికి దిశా నిర్దేశంచేసి భారతరత్నగా ఎదిగారని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతలను రూపుమాపాలని అంబేద్కర్ తెలిపారని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అయన ఆలోచనా విధానాన్ని అడ్డుకొనేందుకు మతోన్మాదులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులను సాధించి పెట్టారని, కానీ వీరికి రాజ్యాధికారం దక్కితే తమ మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కుల రహిత సమాజం కోసం కృషి చేశారని, సమాజంలో అంతరాని తనం, అస్పృశ్యత మొదలగు దురాచారాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడారని అన్నారు. సామాజిక న్యాయం లక్ష్యంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అది నేడు ప్రమాదంలోకి నెట్టబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగం ద్వంసం చేయబడుతుందని, సామాజిక న్యాయాన్ని ఛిన్నా భిన్నం చేసి కుల వ్యవస్థను పెంచి పోషించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజ్యాంగం స్థానంలో మను సంస్కృతిని తీసుకు రావటానికి పూనుకొంటున్నారని తెలిపారు. దానికి వ్యతిరేకంగాకమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు, ప్రజాస్వామ్యవాదులు పోరాడాలన్నారు. అంటరానితనం, వివక్షత దోపిడి లేని నూతన సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, గుర్రం వెంకటేశ్వర్లు, గొర్లె అన్నపూర్ణ, నామా కీర్తి, నునావత్ శ్యామల, నాయకులు వి. పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకటరావు, వైఎస్ గిరి, ఎస్‌ఏ. రహమాన్, నరేష్, గౌస్‌పాషా, దినేష్, పండు, బర్ల వెంకటరత్నం, రామాచారి, లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, కోమటి శ్రీను, జకరయ్య, రాము, సత్యనారాయణ, నిర్వాహక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** దేశ ప్రజల అభ్యున్నత కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేటి పాలకులు కాలరాస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వనాథం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించినంతగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందటం లేదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించన రోజే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం రపతీ ఒక్కరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా దళిత, గిరిజనులపై జరుగుతున్న హింసపై, అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలను బడుగు, బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో అందించే వరకు ఐక్యంగా పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వి. పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకటరావు, వైఎస్ గిరి, గుర్రం వెంకటరత్నం, రామాచారి, లాలాపాషా, అల్లి వెంకటేశ్వర్లు, కోమటి శ్రీను, జకరయ్య, రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**- డిగ్రీ కళాశాలలో :** మండల పరిధి లక్ష్మిదేవిపల్లిలోమి పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళా



శాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలతో కూడిన సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రతీ ఒక్కరికి మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే. మాధవి, టి. అరుణ కుమారి, శెట్టి స్వరూపరాణి, కోటగిరి రాంబాబు, ఎన్. శ్రీదేవి, వి. పవన్, టి. రమేష్, సిహెచ్ లీలా సౌమ్య, ఏ. హారిక,ఎస్‌కే. ఫైనజ్‌ఖాన్, ఈ.శ్రీను, భాను, ప్రవీణ్, డి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్‌లో :** కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 అధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 5, 6 దశల సిఈ మేక ప్రభాకరరావు, 7వ, దశ సిఈ సూర్యనారాయణ, సూపర్నెంట్ ఇంజనీర్ శివరాంరెడ్డి, యుగపతి, జి. రాజ్ కుమార్, హరిలాల్, మోక్షవీర్, అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద, ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భానోత్ మహేష్, ఉప సర్పంచ్ సోలిపురం ప్రభాకర్‌రెడ్డి , వార్డు సభ్యులు రాజుల రాములు, షేక్ జానిమియా, కిన్నెర మహేష్, అబ్బనపూర్ లక్ష్మి , బానోత్ దేశిరం, కోట అశ్విని, పంచాయితీ కార్యదర్శి ముత్తారావు, గ్రామ పెద్దలు కందాల కమలాకర్‌రెడ్డి, తూముల శ్రీను, షేక్ జానీ, కిన్నెర నర్సయ్య, సంద్ర వెంకన్న, సబు దర్గయ్య, ఉప్పల పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సమైక్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి

**ప్రజాపక్షం/మణుగూరు:** సిపిఐ అనుబంధ సంఘమైన గిరిజన సమైక్య ఆధ్వర్యంలో మణుగూరులో అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి మహా గొప్ప వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్తులో ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు వజ్రా వెంకటేశ్వర్లు, కన్నబోయిన ప్రసాద్, గారపాటి నరేష్, వెంకటేశ్వర్లు, మండల రమేష్ పాల్గొన్నారు.



## ఆదర్శనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**-మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సమ సమాజ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఆయన రూపొందించిన రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానేతగా అంబేద్కర్ నిలిచారని, విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని ఆయన చూపించిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉప సర్పంచ్ పొక్కుల రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో పేద విద్యార్థి ప్రతిభ



**ప్రజాపక్షం/పినపాక:** కష్టపడితే ఏ స్థాయినైనా చేరుకోవచ్చని నిరూపించాడు ఓ పేద రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి. జానంపేట గ్రామ పంచాయితీ కొత్తగుంపుకు చెందిన అత్తే లక్ష్మి నారాయణ, జోష్న దంపతుల కుమారుడు నితిన్ కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 463 మార్కులు సాధించి అసమాన ప్రతిభ చాటాడు. చిన్న వ్యవసాయ కుటుంబానికి చెందినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను లెక్కచేయకుండా తల్లిదండ్రులు తన కుమారుడిని చదివించాలని చూపిన పట్టుదల ఫలించింది. అదే సమయంలోఏ చదువుపై ఆసక్తి, క్రమ శిక్షణతో నితిన్ మంచి మార్కులు సాధించి కుటుంబానికి గర్వకాణంగా నిలిచాడు. నితిన్ సాధించిన ఈ విజయంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. పేదరికం అడ్డంకి కాదు, కృషి ఉంటే విజయం సాధ్యమే అనే సందేశాన్ని అతని ఫలితం మరోసారి చాటిచెప్పింది. స్థానికులు, ఉపాధ్యాయులు నితిన్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మహనీయుడు అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని వివిధ గ్రామాలలో పంచాయతీ, ఆయా పార్టీల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను వివరించారు. ఆచార్లగూడెం లో సర్పంచ్ కొలికపోంగు ఉప్పలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనాయిగూడెం లో దళిత సంఘాల ఆధ్వర్యంలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భైరవునిపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గ్రామం మొత్తం బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహాన్ని కి పూల మాలలు వేసి నివాళులర్పించి, నేలకొండపల్లిలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, ఎస్సై సంతోష్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు, బట్టపోతుల ప్రకాషం, కడియాల నరేష్, వివిధ పారీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/కూసుమంచి:** భారత రాజ్యాంగ శిల్పి, మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూసుమంచి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి మహోన్నత ఆశయాలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమ్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు కొండ కృష్ణవేణి మహిపాల్, వడిత్య వెంకటేష్ నాయక్, హాలావత్ వీరియా, డిసిసి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజ్, ఉపాధ్యక్షులు మంకెన వాసు, ఈసీ మెంబర్ బానోత్ వినోద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో ఏదైనా సాధించొచ్చు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** విద్య తో ఏదైనా సాధించవచ్చునని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం లో 470 మార్కులకు గాను, 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జంగిలి గౌతమ్ ను ఘనంగా సన్మానించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువు ను కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గౌతమ్ ఎంపీసీ లో 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయి లో నిలవటం చాలా సంతోషంగా ఉందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బీజెపీ మండలాధ్యక్షుడు సుధాకర్, గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య రామయ్య, ఠాగూర్ సింగ్, రావెళ్ల కోటేశ్వరరావు, జాల నాగేశ్వరరావు, రామావరపు రామారావు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయంకోసం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్

**-విద్య ద్వారానే అసమానతలు దూరం**
**-అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా॥ బిఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపా. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా॥ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమాన అనే విలువలపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగాలంటే విద్య ద్వారానే సాధ్యమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళలకు, వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ప్రపవంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తని కొనియాడారు. సమానత్వం, సేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్రయకమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కులసంఘాల నాయకులు , అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కండి

**-యువశక్తియూత్ సేవలు అభినందనీయం**





**ప్రజాపక్షం/బోనకల్:** అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని, అదే అంబేద్కర్‌కు ఇచ్చే సరైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, యువశక్తి యూత్ సలహదారు ఏనుగు గాంధీ తెలిపారు. దేశ ప్రజలకు ఒక మహోత్తరమైన రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు హక్కుల కారణంగానే బడుగు బలహీన వర్గాలు పురోగతి సాధించాయని ఆయన తెలిపారు. అంబేద్కర్ 135 జయంతిని మండల పరిధి లోని రాపల్లి గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదుగు రాంబాబు అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభను ఏనుగు గాంధీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అంబేద్కర్ శాంతి, సమైక్యత, పురోగమనాన్ని ఆకాంక్షించారన్నారు. రాపల్లి గ్రామంలో యువశక్తి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని గాంధీ అన్నారు. రానున్న కాలంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో తోడ్పాటు అందిచండంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. బోనకల్‌లోని శాంతినిలయం, దివ్యదయాల్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి యంగల ఆనందరావు, పుర ప్రముఖులు గంగవరపు ప్రసాద్, తోట చలపతిరావు, ఏనుగు జనార్థన్,నల్లమల నాగేశ్వరరావు, మోదుగు శివ, మోదుగు భూలక్ష్మి , వెంకటేశ్వర్లు, మోదుగు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు వెంకటకృష్ణ, జ్యోతి, గంగదేవర నరసింహరావు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా

**ప్రజాపక్షం/కల్లూరు:** 14వ తేదీ నుంచి నిరవధిక సమ్మె మున్సిపాలిటీ కార్మికులు చేపట్టిన సమ్మె తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మున్సిపాలిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణమూర్తి, కార్యదర్శి వజీర్ మియా, నాయకులు ప్రకాష్ చిన్న లు తెలిపారు. మంగళవారం సాయంత్రం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్మికులకు చైర్మన్ మోహన్ నాయక్ కు జరిగిన చర్చలలో ఈ నెల 30 తేదీలోపులో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా సమ్మె ను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజర గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్విట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కృష్టారెడ్డి, పుల్లారెడ్డి, కోట ప్రసాద్, కోటయ్య, పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు సరికాదు

**అభివృద్ధికి సహకరించాలి : ఎఎంసి ఛైర్మెన్ హన్మంతరావు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులకు సంభందించి నిరాధార ఆరోపణలు సరికాదని మార్కెట్ కమిటీ ఛైర్మెన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గుండాల కృష్ణ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మొహన్‌రావు మార్కెట్ అభివృద్ధి పనులపై చేసిన ఆరోపణలలో ఎటువంటి నిజం లేదని అవి నిరాధారమైనవన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఛైర్మెన్ హన్మతరావు మాట్లాడుతూ 1937వ సంవత్సరంలో అపరాలతో మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. 1964లో మిర్చి, పత్తి తో పాటు వివిధ రకాల పంటల క్రయ విక్రయాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కార్యకలాపాలు సాగించేందుకు రైతులకు వ్యాపారులకు ఇబ్బందిగా ఉండడంతో మార్కెట్ ను అధునికరించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారన్నారు. ఎటువంటి ప్రణాళిక లేకుండా మార్కెట్‌ను ఆధునికరిస్తున్నారని, 40 అడుగుల రోడ్లను 25 అడుగులు చేస్తున్నారని, వాస్తు దోశం ఉందని ఆరోపించారని అందులో ఎటువంటి వాస్తవం లేదన్నారు . ఎక్కడా ప్రస్తుతం ఉన్న రోడ్లను తగ్గించలేదన్నారు. మార్కెట్ అధునీకరణకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పించాలని ఓ కమిటీని ఏర్పాటు చేసి ఆధునీకరణకు శ్రీకారం చుట్టారన్నరు. 15.05 ఎకరాలలో 155 కోట్లతో ఆధునీకరణ చేపట్టారన్నారు. 2017లో మార్కెట్‌లో జరిగిన విధంగా మరలా జరగకుండా ఉండేందుకు సకల సౌకర్యాలు కల్పించే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారన్నారు. ప్రస్తుతం రూ.114 కోట్లతో 7 షెడ్ల నిర్మాణం మొదటి దశలో జరుగుతుందన్నారు. అందులోనే 300 పడకలతో రైతులు విశ్రాంతి తీసుకునేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దడవాయిలు, హమాలీలకు కూడా ఆఫీస్ రూమ్‌లు, ఎఎంసి కారాయలయం కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేవిధంగా తాగు నీటి కోసం 4 ఆర్‌ఒ వాటర్ ప్లాంట్‌లు మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండవ దశలో రూ.41 కోట్లతో జి+5 విధానంలో రెండు బిల్డింగ్‌లు కమీషన్ దారులకు వ్యాపారులకు నిర్మించనున్నట్లు తెలిపారు. మొదటి దశ నిర్మాణ పనులకు సంబందించి జూన్ వరకు పనులు పూర్తిచేసేందుకు గడువుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3టౌన్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 100 సం॥ల వరకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను ఎంతో ముందుచూపుతో ఆధునీకరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మాని అభివృద్ధికి సంభందించి సలహాలు సూచనలిస్తే స్వీకరిస్తామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా మార్కెట్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తల్లాడ రమేష్, డైరెక్టర్లు సత్యనారాయణ, ప్రసాద్, బాబూరావు, చిట్టి బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో యువత పోరాడాలి

**ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి**




**ప్రజాపక్షం, ఖమ్మం అర్బన్ :** అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు యువత సమస్యలపై పోరాడాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామక్రిష్ణ పిలుపునిచ్చారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా కుల నిర్మూలనకై పోరాడడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జెడ్‌పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారన్నారు. అన్ని వర్గాలకు హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులన్నారు. అంబేద్కర్ కాల్చివేసిన మను స్మృతులను, మను ధర్మాశాస్రాన్ని తీసుకొచ్చి రాజ్యాంగానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాకే దళితులపై అనగారిన వర్గాలపై ధాడులు పెరిగాయన్నారు. కులం మతం పేరుతో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పాలన సాగిస్తుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో నేటి విద్యార్థులు, యువత సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్. జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, జిల్లా కోశాధికారి కొల్లు రవి, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన మహానుభావుడని తహసిల్దార్ లూథర్ విల్సన్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధికి చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు హక్కులు కల్పించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని కొనియాడారు.రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పవన్, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్ల తోపాటు తనికెళ్ల తదితర గ్రామాల్లో మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ మాట్లాడుతు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంవలన ఇప్పటి వరకు పేదలకు రిజర్వేషన్‌లు దక్కాయని అన్నారు. రిజర్వేషన్‌ల వలనే ఎంతోమంది ప్రజాప్రతినిధులు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, కార్మికసంఘం జిల్లా నాయకులు తోటపల్లి సీతారాములు, రైతుసంఘం మండల నాయకులు తండు సోమయ్య, కొణిజర్ల మాజీ ఉపసర్పంచ్ గొడ్డుగొర్ల శ్రీను, రాంబాబు, కొమ్మిన్ని వెంకటకృష్ణ, అడపా భాస్కర్‌రావు, పుట్టా సత్యనారాయణ, యర్ర శ్రీనివాసరావు, ఎస్‌కె సైదులు, బండారు మల్లిఖార్జున్‌రావు, సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వర్లు, తనికెళ్ల ఉపసర్పంచ్ చల్లా నరసింహారావు, తనికెళ్ల శివాలయం చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు, గడల నరేంద్రనాయుడు, తనికెళ్ల మాజీ సర్పంచ్ చల్లా మోహన్‌రావు, బండి లక్ష్మీ నారాయణ, సిపిఎం నాయకులు చల్లా నారాయణ, కవిడ మురళీకృష్ణ, గుమ్మిడెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మహోన్నతుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/చింతకాని :** అంబేద్కర్ భారత దేశంలో పుట్టడం మన అదృష్టమని ఖమ్మం జిల్లా అటవీశాఖాధికారి సిద్దార్ధ విక్రమ్ సింగ్ పేర్కొన్నారు. చింతకాని మండలం నర్సింహాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోయ ఉపేందర్, తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎస్సై వీరేందర్ , కమిటీ సభ్యులు కర్రి వెంకటేశ్వర్లు, భూషయ్య, నాగేశ్వరరావు, భిక్షం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రోడ్డు భద్రత వారోత్సవాలు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పెగళ్ళపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మధిర రూరల్ సిఐ మధు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం పోలీసులు, సర్పంచ్, గ్రామస్తులతో కలసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిఐ రహదారి భద్రతా చర్యలు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపటం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ వంటి కారణల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.